ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 23-10-2025 సంపుటి : 1 సంచిక :126 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భారత్ ఇక రష్యా నుంచి పెద్దగా ఆయిల్ కొనదు

రష్యా నుంచి భారత్ ఆయిల్ దిగుమతులు తగ్గించుకుంటోందన్న ట్రంప్

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మోదీ కూడా కోరుకుంటున్నారన్న అధ్యక్షుడు

ట్రంప్ వ్యాఖ్యలపై ఇంకా స్పందించని భారత ప్రభుత్వం



రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## రెచ్చగొడితే మూల్యం తప్పదు..



పాకిస్తాన్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రికత్తలు కొనసాగుతున్న వేళ దాయాది దేశానికి మరో ఎదురుదెబ్బ తగిలింది.

భారత్-ఆఫ్ఘన్ బంధంపై విమర్శలు చేస్తున్న పాకిస్తాన్‌కు ఆఫ్ఘనిస్తాన్ రక్షణమంత్రి మవ్లావీ మొహమ్మద్ యాకూబ్ ముజాహిద్ స్ట్రాంగ్ కౌంటరిచ్చారు.

పాకిస్తాన్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రికత్తలు కొనసాగుతున్న వేళ దాయాది దేశానికి మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత్-ఆఫ్ఘన్ బంధంపై విమర్శలు చేస్తున్న పాకిస్తాన్‌కు ఆఫ్ఘనిస్తాన్ రక్షణమంత్రి మవ్లావీ మొహమ్మద్ యాకూబ్ ముజాహిద్ స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. మిగతా 2లో

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బల్క్ డ్రగ్

## పార్కును అడ్డుకుంటాం

ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఒకమాట, అధికారంలోకి వచ్చిన తరువాత మరో మాట్లాడటం టీడీపీకి అలవాటేనని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

అనకాపల్లి జిల్లాలో బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న దీక్షలను బుధవారం వైసీపీ నాయకులు సందర్శించి మత్స్యకారులకు సంఘీభావం ప్రకటించారు.

బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటును వైసీపీ అడ్డుకుంటుందని తెలిపారు.

తాము పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకం కాదన్నారు.



అమరావతి : ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఒకమాట, అధికారంలోకి వచ్చిన తరువాత మరో మాట్లాడటం టీడీపీకి అలవాటేనని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. అనకాపల్లి జిల్లాలో బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న దీక్షలను బుధవారం మిగతా 2లో

కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు.

తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు.

సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు.

ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు

బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ. సహకారాలు అందిస్తామని అన్నారు.

గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.

తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి ని యత్నించడం తీవ్ర కలకలం రేపింది

అన్ని రంగాల్లో నంబర్ వన్ గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు.

తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని అన్నారు.


### ఉక్కుపాదంతో

## అణచివేస్తాం

రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ఐలు సహకరించాలి

కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోంది

వయసు 75 ఏళ్లయినా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు.




కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి మిగతా 2లో

## అప్పుడేం చేశారు గాడిదలు కాశారా?



- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫైర్ అయ్యారు.
- మెడికల్ కళాశాలల నిర్మాణం పీపీపీ మోడల్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు.
- గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌ల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫైర్ అయ్యారు. మీడియాతో మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలల నిర్మాణం మిగతా 2లో

### వర్ష ప్రభావిత ప్రాంతాల్లో

## ముందస్తు జాగ్రత్తలు

ఎక్కడా వర్షం నీరు నిలవడం లేదు

రాష్ట్రంలోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో విపత్తుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు.

నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.



రాష్ట్రంలోని వర్ష ప్రభావిత మిగతా 2లో

### 'అబద్ధానికి అధికారం ఇస్తే..

## అది కూటమి ప్రభుత్వం'

రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతోంది.

అబద్ధానికి అధికారం ఇస్తే అది కూటమి ప్రభుత్వమని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ విమర్శించారు.

బోగస్ మాటలతో జనాన్ని మోసం చేస్తున్నారని, ముఖ్యమంత్రే అబద్ధాలు చెప్పడం ఏపీలోనే చూస్తున్నామని ధ్వజమెత్తారు.




## మరింత సులభంగా పౌర సేవలు




- ప్రభుత్వ శాఖల సమాచారం కోసం ఏపీ సెర్చ్‌బార్: సీఎం చంద్రబాబు
- ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.
- అమరావతి సచివాలయంలో ఆయన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవపట్టిస్తుండ్రు



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలిద్దరూ ఊసరవెల్లులను మించిన మాటలు మారుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.
- అచ్చోసిన అంబోతుల్లా తిరుగుతూ డిపాజిట్లు గల్లంతువుతాయన్న భయంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శలు గుప్పించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలిద్దరూ ఊసరవెల్లులను మించిన మాటలు మారుస్తున్నారని మిగతా 2లో

ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు.

కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు.

అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు

ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు.

బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు.

### కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా

## పాలన అందించాం

ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు..గోండు బెబ్బులి

అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు




ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని మిగతా 2లో

## దళారులే దందా చేస్తే ప్రభుత్వం ఉన్నట్లా లేనట్లా?



- కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేసిన పాపానికి అన్నదాతలు అరిగోస పడుతున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు.
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేసిన పాపానికి అన్నదాతలు అరిగోస పడుతున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మిగతా 2లో

# భారత్ ఇక రష్యా నుంచి పెద్దగా ఆయిల్ కొనదు

భారత్ ఇకపై రష్యా నుంచి పెద్ద ఎత్తున ఆయిల్ కొనుగోలు చేయబోదని పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో దీపావళి వేడుకల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాను ఫోన్‌లో మాట్లాడానని, ఈ సంభాషణ ఆధారంగానే ఈ విషయం చెబుతున్నానని స్పష్టం చేశారు."ఈ రోజు నేను ప్రధాని మోదీతో మాట్లాడాను. మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. వారు రష్యా నుంచి పెద్దగా ఆయిల్ కొనబోరు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగియాలని నేను ఎంతగా కోరుకుంటున్నానో, ఆయన కూడా అంతే కోరుకుంటున్నారు. వారు ఇప్పటికే దిగుమతులను బాగా తగ్గించారు, భవిష్యత్తులోనూ తగ్గింపును కొనసాగిస్తారు" అని ట్రంప్ వివరించారు.అయితే, ట్రంప్ తాజా వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ట్రంప్ ఫోన్ కాల్ చేసినందుకు బుధవారం ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలుపుతూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు మాత్రం న్యూఢిల్లీ వాటిని తోసిపుచ్చింది. "భారత్ పెద్ద మొత్తంలో చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటుంది. అస్థిర ఇంధన మార్కెట్‌లో భారతీయ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే మా ప్రథమ ప్రాధాన్యం. మా దిగుమతి విధానాలు పూర్తిగా ఈ లక్ష్యంపైనే ఆధారపడి ఉంటాయి" అని గతంలో భారత్ స్పష్టం చేసింది.ఇదే సమయంలో చైనాతో వాణిజ్య సంబంధాలపైనా ట్రంప్ మాట్లాడారు. "నవంబర్ 1వ తేదీ నుంచి చైనా దిగుమతులపై సుమారు 155 శాతం సుంకాలు విధిస్తాం. ఇది వారికి ఏమాత్రం నిలకడైనది కాదని నేను భావిస్తున్నాను.

# రెచ్చగొడితే మూల్యం తప్పదు..

భారత్‌తో తమ బంధం తమ స్వతంత్ర నిర్ణయమని, ఈ విషయంలో పాకిస్తాన్ వాదన అసంబద్ధమైనదని అంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో, దాయాది పాక్‌కు భారీ షాక్ తగిలినట్టు అయ్యింది.ఇటీవలి కాలంలో పాకిస్తాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు కారణం భారత్ అంటూ పాకిస్తాన్ ఆరోపిస్తోంది. భారత్ వల్లే ఆఫ్ఘనిస్థాన్ దాడులు చేస్తోందనే వాదనపై తాజాగా ఆఫ్ఘనిస్తాన్ రక్షణ మంత్రి మౌలావి మొహమ్మద్ యాకూబ్ ముజాహిద్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్తాన్ వ్యాఖ్యలు నిరాధారం.. అశాస్త్రీయమైనది. పాక్ ఆరోపణలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఆఫ్ఘనిస్థాన్ స్వతంత్ర దేశంగా భారత్‌తో సంబంధాలను కొనసాగిస్తుంది. అదే సమయంలో పాకిస్తాన్‌తో మంచి సంబంధాలను కూడా కోరుకుంటుంది.ఆఫ్ఘనిస్థాన్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు ఎవరికీ ఉపయోగపడవు. మా విధానంలో ఆఫ్ఘన్ భూభాగాన్ని ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఉపయోగించడం ఎప్పుడూ ఉండదు. పాకిస్తాన్ దోహా ఒప్పందాన్ని గౌరవించడంలో విఫలమైతే మళ్లీ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఒకవేళ పాకిస్తాన్ దాడులు జరిపితే ఆఫ్ఘనిస్థాన్ తన భూభాగాన్ని ధైర్యంగా రక్షించుకుంటుంది అని హెచ్చరికలు జారీ చేశారు. ఇదే సమయంలో రాజకీయ ప్రత్యర్థులను ఉగ్రవాదులుగా పాకిస్తాన్ ముద్ర వేయడాన్ని కూడా ఆయన విమర్శించారు.

# అప్పుడేం చేశారు గాడిదలు కాశారా?

పీపీపీ మోడల్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. రూ.5వేల కోట్ల పనులకు రూ.500 కోట్ల పనులే చేశారన్నారు. పులివెందులలో మాత్రమే జగన్.. మెడికల్ కళాశాలను పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో 10 మెడికల్ కళాశాలలు పీపీపీ విధానంలో పూర్తి చేస్తామని ప్రకటించారు.జగన్ బెదిరింపులకు ఎవరూ తగ్గేది లేదన్నారు మంత్రి సత్యకుమార్. జగన్ తిరిగి అధికారంలోకి రావడం కల్ల అని ఎద్దేవా చేశారు. వైసీపీ వచ్చేది లేదు.. చచ్చేది లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పది మెడికల్ కళాశాలు పూర్తి అయితే 70 శాతం పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. యాజమాన్య హక్కులు, నిర్వహణ మొత్తం ప్రభుత్వం చేతిలోనే ఉంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేడు పీపీపీ విధానంలో తాము నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేయకుండా గాడిదలు కాశారా? అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.ఉద్దానం విషయంలోనూ రాద్ధాంతం చేస్తున్నారని.. ఇలా చేస్తే 11 సీట్లు కూడా ఈసారి రావన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించారని జగన్ కక్ష కట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగకుండా అడ్డు పడుతున్నారన్నారు. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని.. వాళ్లకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై చర్చిస్తున్నామని.. అన్నీ సర్దుకుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# మరింత సులభంగా పౌర సేవలు

ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అమరావతి సచివాలయంలో ఆయన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరాలని స్పష్టం చేశారు. ఇందుకోసం సాంకేతికతను జత చేయాలని సూచించారు. ప్రజల నుంచి సేకరిస్తున్న సమాచారాన్ని డేటా అనలిటిక్స్‌తో విశ్లేషించుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న సేవల విషయంలో టెక్నాలజీ ఆడిటింగ్‌ను కూడా నిర్వహించాలన్నారు. వీటితోపాటు మంత్రులు, అధికారులు ఫైళ్ల క్లియరెన్సులో ఎంత సమయం తీసుకుంటున్నారన్న అంశాన్ని కూడా బేరీజు వేస్తామని పేర్కొన్నారు. తద్వారా ఏ స్థాయిలో ఎక్కువ ఫైళు పెండింగ్‌లో ఉండిపోతున్నాయన్న వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని ఏ శాఖకు సంబంధించిన సమాచారాన్ని అయినా ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా ఏపీ సెర్చ్‌బార్‌ను అందుబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు ఆదేశించారు. ఉచిత ఇసుక, ఇతర సేవలు అందిస్తున్న వెబ్‌సైట్లు, యాప్‌లను ప్రజలు సులువుగా ఉపయోగించేలా ఉండాలని స్పష్టం చేశారు. వివిధ శాఖల సమాచారాన్ని 'డేటా లేక్' ద్వారా త్వరలోనే అనుసంధానిస్తామని పేర్కొన్నారు.

## దళారులే దందా చేస్తే ప్రభుత్వం ఉన్నట్టా లేనట్లా?

కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఇవాళ ఎక్స్ వేదికగా ఆమె పోస్టు పెట్టారు. దళారులే ఏకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కన్నా రూ.400 తక్కువకు మక్కలు కొనుగోలు చేస్తున్నారంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు సమయానికి విత్తనాలు, ఎరువులు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయలేకపోతోందని, రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల వ్యథలు పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న బంద్‌లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత... కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్నామని చెబుతూ అవే పార్టీలు బంద్‌లో పాల్గొనడం "హంతకులే నివాళులు అర్పించినట్లు" ఉందని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.ఖైరతాబాద్ చౌరస్తాలో బీసీ బంద్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన మానవహారంలో ఆమె పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవపట్టిస్తుండ్రు

కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.అచ్చోసిన అంబోతుల్లా తిరుగుతూ డిపాజిట్లు గల్లంతువుతాయన్న భయంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శలు గుప్పించారు. వారి పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గాంధీభవన్ నిర్వహించిన మీడియా సమావేశంలో చామల కిరణ్? కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్?హయాంలో పదేళ్లు ఉద్యోగాలు ఇవ్వకుండా.. ఇంట్లో వాళ్లందరూ పదవులు పొంది రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లదే దండుపాళ్యం ముఠా అని ఆయన మండిపడ్డారు. వారి పాలనను తట్టుకోలేకనే కంటోన్మెంట్‌లో మూడో స్థానం, ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుండుసున్నా సీట్లు ఇచ్చారని ఆయన విమర్శలు గుప్పించారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో వీరి పాలన తట్టుకోలేక ఫాంహౌస్‌కు పరిమితం చేశారని, ఎన్నికలు దృష్టిలో పెట్టుకునే ప్రజల్లోకి వస్తుంటారని మండిపడ్డారు. ఓట్ల కోసం చంద్రబాబు పేరు తీసుకుంటున్నారని, ఈ డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. తమ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్?నామినేషన్లు వేస్తే వారికి భయం పట్టుకుందని, వచ్చిన జనాన్ని చూసి బీఆర్ఎస్‌కు దడ పట్టుకొస్తుందని కామెంట్ చేశారు. బీఆర్ఎస్‌కు విజయంపై నమ్మకం లేకనే విష్ణువర్ధన్ రెడ్డితో నామినేషన్ వేయించారని, అభ్యర్థి ఎవరో తెలియని అయోమయంలో ఉన్నారని చామల కిరణ్ కుమార్?రెడ్డి ఎద్దేవా చేశారు. వేరే పార్టీ నుంచి గెలిచిన తలసాని, సబితా ఇంద్రారెడ్డిలను మంత్రివర్గంలోకి తీసుకున్న వారు ఇప్పుడు దానం నాగేందర్‌పై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయన అంశం స్పీకర్ చూసుకుంటారని అన్నారు.

## డీఎస్పీ జయసూర్య మంచి అధికారి.. పవన్‌కు ఎవరేం చెప్పారో

భీమవరం డీఎస్పీ జయసూర్య పై వచ్చిన ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది. సివిల్ వివాదాల్లో కలుగజేసుకుంటున్నారని వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ నయీం అస్మీని డిప్యూటీ సీఎం పవన్ నివేదిక కోరిన విషయం తెలిసిందే.అయితే ఈ నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. భీమవరం డీఎస్పీ జయసూర్య ఓ మంచి అధికారి అని తెలిపారు. జయసూర్యపై పవన్‌కు ఎవరేం చెప్పారో తనకు తెలియదన్నారు. గోదావరి జిల్లాల్లో పేకాట ఆడటం అనేది సహజమన్నారు. 13 ముక్కలాట నేరం కాదని తెలిపారు. కానీ పేకాటపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని చెప్పారు. కొంతకాలంగా భీమవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో పేకాట లాంటి జూదాలు జరగడం లేదని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.

# ఉక్కుపాదంతో అణచివేస్తాం

పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు.బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.కాగా.. తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. సాయంత్రానికి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏ పార్టీలకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు వీడియోలు వైరల్ చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.అన్ని రంగాల్లో నంబర్ వన్ గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. చాలారాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్కాల్తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది.ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్ కల్యాణ్ సహకారంతో ప్రభుత్వం ముందుకెళ్లోంది. అన్ని రంగాల్లో రాష్ట్రం నంబర్ వన్ గా ఉండేలా కృషి చేస్తోంది. పోలవరం పనులు పూర్తిచేసి నీరందిస్తాం. రాష్ట్రానికి మేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దు. ఆస్ట్రేలియా కంపెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసదర్లలా పనిచేయాలి.

# కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించాం

ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు.ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు.ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.ఆలిండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆలిండియా కరప్షన్ కమిటీగా మారిందని, అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్ పార్టీకి మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ నాయకత్వం వహిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మంగళవారం హైదరాబాద్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఎద్దేవా చేశారు. ప్రజా పాలన పేరిట అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని ధ్వంసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు పీడితులుగా మారారని ఆవేదన వ్యక్తంచేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయిన దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉండటం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తాము ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకునే ధైర్యం లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోలేదని చెప్తున్న కాంగ్రెస్ తమ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఎలా చేర్చిందని ప్రశ్నించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఇబ్రహీంనగర్‌లో ఉన్న బస్తీ దవాఖానను సందర్శించిన కేటీఆర్ అనంతరం మాట్లాడుతూ కనీస వైద్య సేవలు దేవుడెరుగు, కనీసం సంక్షేమ పథకాలను కూడా సమర్థంగా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీమంత్రి తాటికొండ రాజయ్య, స్థానిక బీఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం వైద్యారోగ్య శాఖను బలోపేతం చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. గడిచిన పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు వైద్య సేవలను సులభంగా అందించాలని 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉచిత వైద్య పరీక్షల కోసం తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్లు, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీతోపాటు, అనుబంధంగా ఆసుపత్రులను నిర్మించినట్టు గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలోనే తెలంగాణ డయాగ్నోస్టిక్ సేవలు కూడా దెబ్బతిన్నాయని అన్నారు. రాష్ట్రం నలుమూలాల నుంచి మెరుగైన, అధునాతన, కార్పొరేట్ వైద్య సేవల కోసం నగరానికి వచ్చే పేద, మధ్య తరగతి వర్గాలకు అనువుగా ఉండేలా నాలుగు టిమ్స్‌లను ఏర్పాటు చేసినట్టు వివరించారు.వెయ్యి పడకలతో ఒక దవాఖానను ప్రారంభించామనీ, 2 వేల పడకలతో నిమ్స్ విస్తరణకు చర్యలు తీసుకున్నామనీ, 90 శాతం పనులు బీఆర్ఎస్ పాలనలోనే పూర్తి చేశామని, మిగిలిన 10 శాతం పనులు కూడా కాంగ్రెస్ పార్టీ చేయలేకపోతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మరో 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలనీ, టిమ్స్ దవాఖానలను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలనీ డిమాండ్ చేశారు. లేదంటే నగరం నలువైపుల ఉన్న టిమ్స్ దవాఖానల వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వైద్యారోగ్య పరిస్థితులపై నివేదికను సిద్ధం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. ఇప్పటికీ బస్తీ దవాఖానాల్లో సిబ్బందికి, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవ్వాల్సిన జీతం, వేతనాల పెంపును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 108 రకాల మందులు అందుబాటులో ఉండే బస్తీ దవాఖానాల్లో అత్యవసర మందులు కూడా లేకుండా పోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు.

# 'అబద్ధానికి అధికారం ఇస్తే.. అది కూటమి ప్రభుత్వం'

అబద్ధానికి అధికారం ఇస్తే అది కూటమి ప్రభుత్వమని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ విమర్శించారు. బోగస్ మాటలతో జనాన్ని మోసం చేస్తున్నారని, ముఖ్యమంత్రే అబద్ధాలు చెప్పడం ఏపీలోనే చూస్తున్నామని ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. 'ఆయన చెప్పేవి నిజమా? అబద్ధమా? అని జనం కూడా చర్చించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతోంది. టీడీపీ నేతలు నకిలీ మద్యం తయారు చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. కానీ మాపార్టీ పైకి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. వైరస్ కంటే ప్రమాదకరంగా టీడీపీ మారింది. తుని, రాజమండ్రిలో మైనర్ బాలికలపై జరిగిన సంఘటనలు దారుణం' అని కూటమి పాలనపై మండిపడ్డారు.మన సైన్యం పాకిస్తాన్‌ను భయకంపితులను చేసిందన్నారు. వాయుసేన నైపుణ్యాలు, నావికాదళం ధైర్యసాహసాలు పొరుగుదేశానికి చుక్కలు చూపించాయని తెలిపారు. ప్రధాని మోదీ గోవా తీరంలో స్వదేశీ యుద్ధ విమాన వాహకనౌక 'ఐఎన్ఎస్ విక్రాంత్'పై నావికాదళంతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.ఆయన సాయంత్రం ఇక్కడికి చేరుకున్నారు. రాత్రంతా ఐఎన్ఎస్ విక్రాంత్‌లోనే ఉన్నారు. ఉదయం యోగా చేశారు. నావికా దళం జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించారు. నేవీ అధికారులు, సిబ్బంది దేశభక్తి గీతాలు ఆలపించారు. ఆపరేషన్ సిందూర్‌లో సైనిక దళాల విజయానికి గుర్తుగా ప్రత్యేకంగా రాసిన పాటను సైతం వారు ఆలపించారు. నేవీ సిబ్బందికి ప్రధాని మోదీ మిఠాయిలు తినిపించారు. విందు భోజనం చేశారు. పగటిపూట, రాత్రిపూట ఐఎంఐ%-%27 యుద్ధ విమానాల టేకాఫ్, ల్యాండింగ్‌ను స్వయంగా తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశీయంగా నిర్మించుకున్న ఐఎన్ఎస్ విక్రాంత్ నౌక ఆత్మనిర్భర్ భారత్‌కు శక్తివంతమైన ప్రతీక అని అభివర్ణించారు. ఈ నౌకను మన నావికాదళానికి అప్పగించడం ద్వారా వలసవాద పాలన నాటి ఆనవాళ్లను వదిలించుకున్నామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఐఎన్ఎస్ విక్రాంత్ పాకిస్తాన్‌కు నిద్రలేని రాత్రుళ్లు మిగిల్చిందని అన్నారు. శత్రువును కాళ్లబేరానికి తీసుకొచ్చిందని కొనియాడారు. ఇది కేవలం యుద్ధనౌక కాదని.. 21వ శతాబ్దంలో మన కఠోర శ్రమ, నైపుణ్యం, అంకితభావానికి ఉదాహరణ అని స్పష్టం చేశారు. సైన్యంలో స్వయం సమృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. సైనిక దళాలు మరింత బలోపేతం కావాలన్నారు. బ్రహ్మోస్, ఆకాశ్ వంటి క్షిపణులు ఆపరేషన్ సిందూర్‌లో తమ శక్తిసామర్థ్యాలను నిరూపించుకున్నాయని, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని చెప్పారు. సైన్యానికి అవసరమైన వేలాది పరికరాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నామని, దిగుమతులు నిలిపివేశామని అన్నారు.గత 11 ఏళ్లలో మన రక్షణ ఉత్పత్తులు మూడు రెట్లకుపైగా పెరిగాయని, గత ఏడాది రూ.1.5 లక్షల కోట్లకు చేరాయని హర్షం వ్యక్తంచేశారు. 2014 నుంచి 40కి పైగా దేశీయ యుద్ధ విమానాలు, జలాంతర్గాములను నావికాదళానికి అప్పగించామని తెలియజేశారు. త్రివిధ దళాలకు అవసరమైన ఆయుధాలు, పరికరాలు ఎగుమతి చేసే సామర్థ్యాన్ని సాధించామని వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల ఎగుమతిలో అగ్రస్థానానికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ స్పష్టం చేశారు. తీర రక్షక దళం(కోస్ట్ గార్డు) సేవలను ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నేవీతో కలిసి పని చేస్తూ రాత్రింబవళ్లు తీర ప్రాంతాలను చక్కగా కాపాడుతోందని తెలిపారు. నావికా దళం కొత్త జెండాకు ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిగా నిలిచారని వివరించారు. ఈ సందర్భంగా గోవా తీరంలో ఐఎన్ఎస్ విక్రాంత్‌తోపాటు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ మోర్ముగోవా, ఐఎన్ఎస్ చెన్నై, ఐఎన్ఎస్ ఇంఫాల్, ఐఎన్ఎస్ కోల్‌కతా, ఐఎన్ఎస్ తుశీల్, ఐఎన్ఎస్ తబర్, ఐఎన్ఎస్ తేజ్, ఐఎన్ఎస్ బేత్వా, ఐఎన్ఎస్ దీపక్, ఐఎన్ఎస్ ఆదిత్య వంటి విమాన వాహన నౌకలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. అలాగే పలు యుద్ధ విమానాల విన్యాసాలు ఎంతగానో అలరించాయి. నావికా దళం సిబ్బందితో కలిసి నిర్వహించుకున్న ఈ దీపావళి తనకు ఎంతో ప్రత్యేకం అని పేర్కొన్నారు.

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు

ప్రాంతాల్లో విపత్తుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ముంపు నివారణ చర్యలను చేపట్టామన్నారు. నెల్లూరు కార్పొరేషనులో సిల్ట్ తొలగించడం వల్ల ఎక్కడా వర్షం నీరు నిలవడం లేదన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా పంట కాలువలను ఆక్రమించి నిర్మాణాలు జరిగాయన్నారు. వాటి వల్ల నీటి ప్రవాహంలో అడ్డంకులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే కాలువలపై వెలసిన ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు.రాష్ట్రంలో మంత్రుల మధ్య ఎలాంటి ఇగో ఫీలింగ్స్ లేవని హోంమంత్రి అనిత అన్నారు. కూటమి నేతల మధ్య మంచి అవగాహన, సమన్వయం ఉన్నాయని, అధికారులు కలిసిమెలసి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రి నారాయణ, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావుతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. నెల్లూరు జిల్లా దారకానిపాడులో లక్ష్మయ్యనాయుడు హత్యకు కులాలతో సంబంధం లేదని, ఆర్థిక వ్యవహారాల కారణంగానే జరిగినట్లు మృతుడి భార్యే చెప్పారని వివరించారు. ఈ విషయంలో కులాలను రెచ్చగొడితే ఉపేక్షించబోమని వ్యాఖ్యానించారు. గతంలో హోంశాఖ గురించి కొన్ని వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... ఇప్పుడు భీమవరం డీఎస్పీపై డీజీపీని నివేదిక కోరడంపై ఓ విలేకరి ప్రశ్నించగా... 'పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం. ఆయన సూచనలు ఇవ్వడంలో తప్పేముంది..? ప్రతిదీ భూతద్దంలో చూడకండి. ఎందుకింత రాద్ధాంతం చేస్తున్నారు..? మాకు లేని ఇగో మీకెందుకు..? డీఎస్పీ విషయం మా నోటీస్‌లో ఉంది. నాకూ రిపోర్టులు వచ్చాయి. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటాం' అని చెప్పారు. రాజ్యాంగపరంగా డిప్యూటీ సీఎం డీజీపీని నివేదిక కోరవచ్చా..? అని ప్రశ్నించగా.. 'మేమంతా ఒక్కటే. అయినా ఇలాంటి ప్రశ్నలు గత ప్రభుత్వంలో జగన్‌ను అడిగి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి ఉండేది కాదు. ఎన్డీయే ప్రభుత్వంలో ఏదో రకంగా చిచ్చు పెట్టాలని చూస్తారు. మాకూ మాకూ అవగాహన, సమన్వయం ఉన్నాయి. ఎటువంటి ఇగోలు లేకుండా పనిచేస్తున్నాం. మా అధికారులూ కలిసి పనిచేస్తున్నారు. మేమంతా కలిసి పని చేసుకుంటున్నప్పుడు ఈ ప్రశ్న అవసరం లేదని మా అభిప్రాయం' అని అనిత బదులిచ్చారు.జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన విప్లవ యోధుడు కొమురం భీమ్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కొనియాడారు. కొమురం భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.ముఖ్యమంత్రిగా కేసీఆర్ కొమురం భీమ్ గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలిసేలా పోరుగడ్డ జోడేఘాట్‌ను గొప్ప స్మారక క్షేత్రంగా అభివృద్ధి చేశారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున కొమురం భీమ్ స్మారక భవనాన్ని నిర్మించి ఆదివాసుల ఆత్మగౌరవాన్ని సమున్నతంగా నిలిపారని అన్నారు. వారి పోరాట చరిత్ర నిత్య స్ఫూర్తి, కొమురం భీమ్ ఆశయ సాధనకు ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బల్క్ డ్రగ్ పార్కును అడ్డుకుంటాం

వైసీపీ నాయకులు సందర్శించి మత్స్యకారులకు సంఘీభావం ప్రకటించారు.అనంతరం బొత్స మీడియాతో మాట్లాడారు. బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటును వైసీపీ అడ్డుకుంటుందని తెలిపారు. తాము పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకం కాదన్నారు. అయితే ప్రజల ప్రాణాలను హరించే పరిశ్రమలను వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. గతంలో మంత్రి అనిత ఎన్నికలకు ముందు బల్క్‌డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని చెప్పి, ఇప్పుడు దాని ఏర్పాటు ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు మత్స్యకారుల దీక్షా శిబిరాన్ని సందర్శించామని, త్వరలోనే దీక్ష శిబిరాన్ని జగన్ సందర్శిస్తారని వెల్లడించారు. సమస్యపై నిలదీస్తున్న ప్రజలపై ప్రభుత్వం పెడుతున్న కేసులను వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎత్తివేస్తామని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. బుధవారం వైఎస్సార్సీపీ బృందం వాళ్లను పరామర్శించి సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన అనంతరం బొత్స మీడియాతో మాట్లాడుతూ.. "మత్స్యకారులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వైఎస్ జగన్‌కు వివరించారు. ఆయన ఆదేశాలతోనే మేం ఇక్కడికి వచ్చాం. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. కూటమి ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండి..పరిశ్రమలకు వైఎస్సార్సీపీ వ్యతిరేకం కాదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్ వల్ల జీవితాలు నాశనం అవుతాయని ప్రజలే అంటున్నారు. అలాంటప్పుడు స్థానికుల అభీష్టానికి వ్యతిరేకంగా ఎలా ఏర్పాటు చేస్తారు?. వైఎస్సార్సీపీ హయాంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా?. అప్పుడు.. ఇప్పుడు.. మేం ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటాం. బల్క్ డ్రగ్ పార్క్‌ను ఏర్పాటు కానియ్యం" అని అన్నారు.

త్వరలో జగన్ రాక..

"మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం" అంటూ పలువురు బొత్స వద్ద వాపోయారు.ఈ సందర్భంగా మత్స్యకారులన ఉద్దేశిస్తూ బొత్స మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మీ కోరికను నెరవేరుస్తారు. ఈ పోరాటంలో కూటమి ప్రభుత్వం పెడుతున్న కేసులను.. జగన్ అధికారంలోకి వచ్చాక తొలగిస్తారు. మీతో పాటు మేము పోరాటం చేస్తాం. మీకు అండగా మేముంటాం. తప్పు చేసిన కూటమికి శిక్ష తప్పదు. మీరు చెప్పిన ప్రతి మాటను వైఎస్ జగన్ దృష్టికి వెళ్తాం. త్వరలో రాజయ్యపేటకు జగన్ వస్తారు" అని బొత్స తెలిపారు.

పోలీసుల ఓవరాక్షన్‌పై..

రాజయ్యపేట దీక్షాశిబిరానికి వైఎస్సార్సీపీ నేతలు వెళ్లనీయకుండా పోలీసులు ఆంక్షలను విధించారు. అయితే వాటిని దాటుకుని నేతలు అక్కడికి చేరుకున్నారు. దీనిపై బొత్స మాట్లాడుతూ.. 'రాజయ్యపేట పర్యటనపై అనేక ఆంక్షలు పెట్టారు. కనీస మానవత్వం లేకుండా కూటమి వ్యవహరిస్తోంది. గ్రామస్తులను ఆధార్ కార్డులు చూపించమని అడుగుతున్నారు. ఏమైనా సంఘ విద్రోహశక్తులా?" అని బొత్స నిలదీశారు.బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది అని విమర్శలు చేశారు.హైదరాబాద్‌లోని నల్లకుంట పరిధిలోని ఉన్న శంకర్‌మఠ్‌కు బుధవారం ఉదయం బండి సంజయ్ వెళ్లారు. శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం, బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా?. కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా?. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా?. పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.బీహార్ ఎన్నికల కోసం తెలంగాణ నుంచే పైసలు పంపుతున్నారు కదా. మరి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందా?. తక్షణమే బకాయిలు రూ.10 వేల కోట్లు చెల్లించాలి. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయి. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి నిరసనలకు దిగుతాం. ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనీయబోమని హెచ్చరిస్తున్నాం. ఇదే సమయంలో కళాశాలల యజమాన్యాలు కూడా ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులని అన్నారు.

# భారీ వర్షాలతో నిరాశ్రయులైన వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి జిల్లా కార్యదర్శి పి. మురళి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, ప్రజలు నిరాశ్రయులై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి పి. మురళి ఆందోళన వ్యక్తం చేశారు. రహదారులు బంద్ కావడంతో నిత్యావసర సరుకులు అందక ప్రజలు పస్తులతో జీవనం సాగిస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిపిఐ పార్టీ శ్రేణులు గత రెండు రోజులుగా వర్షాలతో ప్రభావితమైన ప్రాంతాలలో సహాయక చర్యలు చేపడుతున్నాయని మురళి తెలిపారు. ఇందులో భాగంగా కాళహస్తి రూరల్ ప్రాంతంలోని ముండ్లపూడి గ్రామం ఎస్టీ కాలనీలో రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆయన కాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్యతో కలిసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. తిరుపతి నగరంలోని దేవుడి కాలనీ, ఓటేరు గంగిరెడ్డుల కాలనీ, ఏర్పేడు మండలంలోని జగనన్న కాలనీ, ముసలిపేడు, బి.ఎన్. కండిగ సూళ్లూరుపేట రహదారి వద్ద వక్రపాలెం ఎస్టీ కాలనీ, రేణిగుంట మండలంలోని తారకరామ కాలనీ, పద్మానగర్, కుర కాల్వ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. కాళహస్తి పట్టణంలోని ఎస్టీ కాలనీలో ప్రభుత్వం సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన గృహాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పైపెచ్చులు ఊడిపడుతున్నాయని, వర్షపు నీరు




ఇళ్లలోకి చొరబడుతోందని ఆయన తెలిపారు. దెబ్బతిన్న ఇళ్లను పూర్తిగా కూల్చివేసి కొత్త ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, ప్రతి ఇల్లు మరమ్మత్తులకు కనీసం ?50,000 నష్టపరిహారం మంజూరు చేయాలని, అలాగే ఒక నెలకు అవసరమైన నిత్యావసర సరుకులను ప్రభుత్వం వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లను తక్షణం మరమ్మత్తు చేయాలని, విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని మురళి కోరారు. వర్షాల అనంతరం వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రజల ఆరోగ్యం కాపాడటానికి ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధికారులతో టెలి కాన్ఫరెన్స్

- విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి
- లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చండి
- ఆహారం, నిత్యవసరాలు సరఫరా చేయండి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : రంజిత్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా సంభవించే విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సుధీర్ రెడ్డి ప్రభుత్వాధికారులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా వాగులు,వంకలు పొంగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అందులోకి తరలించి సురక్షితంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ భవనాలను పునరావాస కేంద్రాలుగా వాడుకోవాలని అవి సరిపోకపోతే ప్రైవేటు భవనాలను కూడా తీసుకొని ప్రజలను సురక్షితంగా ఉంచాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహార ఏర్పాట్లు చేయటానికి కూడా సిద్ధంగా ఉండాలన్నారు. వాగు, నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న రోడ్లను ప్రజలు ఉపయోగించకుండా మరొక రోడ్డు మార్గానికి రవాణాను మళ్లించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా అవసరాలకు ప్రజలు బయటకు రాకుండా చూడాలన్నారు. ఈ భారీ వర్షాలను సమర్థవంతంగా ఎదుర్కొని ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు జరిగే ప్రమాదాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతం, లోతట్టు ప్రాంత ప్రజలకు ఆహారం



నిత్యవసరాలు సరఫరా చేయాలని తెలిపారు.

# అతి జరుర్ తుఫాన్ కారణంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్


శ్రీకాళహస్తి,
గాయత్రి వార్తలు:
రిపోర్టర్: రంజిత్

అతి జరుర్ తుఫాన్ కారణంగా తొట్టంబేడు మండలం తహసీల్దార్ పి. భారతీ శ్రీకాళహస్తి విభాగం తొట్టంబేడు మండలం 20.10.2025 నుండి 25.10.2025 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పరిస్థితిని పర్యవేక్షించుటకు కార్యాలయ సిబ్బందికి విధులు కేటాయించబడింది..జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, తిరుపతి వారు తేదీ 10.2025 న జారీ చేసిన ఆదేశాలు భారత వాతావరణ శాఖ (IMD) ఆధారంగా 20.10.2025 నుండి 25.10.2025 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దక్షిణ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, తిరుపతి వారు తెలియజేశారు.
ఈ నేపథ్యంలో వర్ష పరిస్థితులను పర్యవేక్షించుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.

**అందువల్ల కింది సిబ్బందికి విధులు కేటాయించబడినవి:**

*తేది సమయం ఉద్యోగి పేరు హోదా సంప్రదింపు నంబర్*

20.10.2025 ఉదయం 8.00 నుండి రాత్రి 8.00 వరకు బి. దినేష్, సుందరయ్య వీఆర్ఓ, వీఆర్ఏ 9491998202
20.10.2025 రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు ఎన్. కన్నయ్య, మణి వీఆర్ఓ, వీఆర్ఏ 8008898100
21.10.2025 ఉదయం 8.00 నుండి రాత్రి 8.00 వరకు ఎం. బాలాజీ, దనమ్మ టైపిస్టు, వీఆర్ఏ 8985342883
21.10.2025 రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు కె. రవి, అనిల్ వీఆర్ఓ, వీఆర్ఏ 9866853859
22.10.2025 ఉదయం 8.00 నుండి రాత్రి 8.00 వరకు బి. నారాయణ, హరి ఎస్ఏ వీఆర్ఓ, వీఆర్ఏ 9701383437
22.10.2025 రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు ఎన్. కన్నయ్య, రమణయ్య వీఆర్ఓ, వీఆర్ఏ 8008898100
23.10.2025 ఉదయం 8.00 నుండి రాత్రి 8.00 వరకు కె. గోపీనాథ్ రెడ్డి, అదిలక్ష్మి వీఆర్ఓ, వీఆర్ఏ 9652445876
24.10.2025 రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు చైతన్య, సుందరయ్య వీఆర్ఓ, వీఆర్ఏ 6303503927
25.10.2025 ఉదయం 8.00 నుండి రాత్రి 8.00 వరకు మనసా, భవాని ఓ.ఎస్, వీఆర్ఏ 7032989391
25.10.2025 రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు సి. శంకరయ్య, కె. గున్నయ్య వీఆర్ఓ, వీఆర్ఏ 9014926162


PROCEEDINGS OF THE TAHSILDAR THOTTAMBEDU MANDAL

ఏమైనా నిర్లక్ష్యం లేదా విధుల్లో లోపం కనపడినచో తగిన చర్యలు తీసుకోబడును.కంట్రోల్ రూమ్ నంబర్: 2491077046
తహసీల్దార్ కార్యాలయ సంప్రదింపు: 8919025988

# జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులుగా రవీంద్ర



తిరుపతి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం

తిరుపతి పట్టణానికి చెందిన ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మైలాపూర్ రవీంద్రకి మరో గౌరవప్రదమైన పదవి దక్కింది. ఆయనను జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "తిరుపతి జిల్లాలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించే నాయకుడు రవీంద్ర. అలాంటి సేవా మనసు కలిగిన వ్యక్తికి ఈ పదవి ఇవ్వడం మా వేదికకు గర్వకారణం" అని తెలిపారు. రానున్న రోజుల్లో రవీంద్ర రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్ర మాట్లాడుతూ, "నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లుగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. సంస్థ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తాను. త్వరలో మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు. అదే విధంగా, చేతి వృత్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదనలు సమర్పించి, వృత్తి నిపుణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఆకలితో బాధపడుతున్నవారికి అండగా విజయ్ కుమార్ రెడ్డి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పలువురు నిరుపేద కుటుంబాలు ఆహార సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆ కుటుంబాల ఆకలి బాధలు తీరాలని మానవత్వంతో ముందుకొచ్చిన వైఎస్ఆర్సిపి నాయకుడు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వై. విజయ్ కుమార్ రెడ్డి పేద కుటుంబాలకు సాయం అందించారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపు మేరకు, వర్షాల వలన ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు తోడుగా ఉండాలనే సంకల్పంతో, రోజు కూలి పనుల ద్వారా జీవనం సాగించే నిరుపేద ఎస్సీ కుటుంబాలకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ మానవతా కార్యక్రమం ద్వారా పేదల ఆకలి బాధలను తీరుస్తూ, సానుభూతి మరియు సేవా భావంతో ముందుకు వచ్చిన విజయ్ కుమార్ రెడ్డి గారిని స్థానిక ప్రజలు ప్రశంసించారు. సహాయం అందుకున్న కుటుంబాలు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాయి.

# నీటి ప్రవాహంలోనూ ప్రజలకు తోడుగా పోలీసులు

- దొమ్మరపాలెం అరవకొత్తూరు రోడ్డుపై నీటి ప్రవాహం వాహనదారుల భద్రత కోసం పోలీసుల కృషి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్: రంజిత్



దొమ్మరపాలెం అరవకొత్తూరు మధ్యగల కలుజు కాలువ వద్ద అధిక వర్షాల కారణంగా నీటి ప్రవాహం పెరగడంతో వాహనదారులు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల భద్రత దృష్ట్యా శ్రీకాళహస్తి రూరల్ ఎస్సై నరసింహారావు ఆదేశాల మేరకు కానిస్టేబుల్స్ పెంచల్ కుమార్, శ్రీనివాసులు నాయుడు ఉండి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. వాహనదారులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, నీటి ప్రవాహం తగ్గేవరకు ఆ రహదారిపై ఆచితూచి ప్రయాణించాలని పోలీసులు సూచిస్తున్నారు. ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న పోలీసులునిర్వర్తించారు తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారు అక్కడ ప్రజల మన్నలను పొందారు

# ఎస్టీ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి పట్టణంలోని నీలకంటేశ్వర స్వామి గుడి సమీపంలోని కాపురాలు వున్న ఎస్టీ కాలనీల యందు వర్షాల నేపథ్యంలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య కాలనీవాసులను కలుసుకున్నట్లుగా సుబ్బయ్య వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ు "వర్షాలు ఎక్కువగా పడుతున్న ఈ సమయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చినా, లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనా వెంటనే నాకు వెంటనే సమాచారం ఇవ్వాలని, మీ సమస్యలను శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరిష్కారం చేయిస్తాను" అని తెలిపారు.

# నిత్యవసర సరుకులు అందజేసిన పేట బ్రదర్స్

నిస్సహాయ కుటుంబానికి బియ్యం,
నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జనసేన నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం

తొట్టంబేడు, గాయత్రి వార్తలు:
రిపోర్టర్: రంజిత్



తొట్టంబేడు మండలం శివనాదపాలెం పంచాయతీలోని హరిజనవాడకు సంబంధించినటు వంటి గురవయ్య అనే కుటుంబం తనకు గొంతు క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నానని, అంతేకాకుండా ఈ వర్షాల కారణంగా పరిస్థితి సరిగా లేదని , హాస్పిటల్ కి వెళ్లి టాబ్లెట్లు కూడా తీసుకోలేని పరిస్థితిలో ఉన్నామని, జనసేన నాయకులు మనీ కి తెలపడం జరిగింది, వెంటనే స్పందించిన జన సైనికులు టాబ్లెట్లకు కొంత నగదు ఏర్పాటు చేయడం జరిగింది, అంతేకాకుండా జనసేన నాయకులుజన సైనికులు పేట బ్రదర్స్ మిత్ర బృందం కలిసి ఈరోజు స్వయంగా వాళ్ళ ఇంటికి వెళ్లి ఒక నెలకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, ఆ కుటుంబ సభ్యులు చాలా ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, దినేష్, ముని చంద్ర, సాయి, గోపి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

**ఒంగోలు : గాయత్రి వార్తలు:**
జిల్లాలో వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ స్పందన ఇవ్వడానికి జిల్లా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలు మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగిందని, అవి 24x7 అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు." అంతేకాకుండా నదులు, వాగులు, వంకలు, చెరువుల వద్ద ప్రమాద సూచన ప్రాంతాల్లో పికెట్స్ ఏర్పాటు చేయాలని, రాత్రి పూట కూడా నిరంతర గస్తీ నిర్వహించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.వరదల తీవ్రత, నష్టం, రహదారుల్లో ఏర్పడిన చీలికలు, ప్రజలు చిక్కుకుపోయిన ప్రాంతాలు మరియు సహాయక చర్యల స్థితిని అంచనా వేయడానికి అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ సేవలను సిద్ధంగా ఉంచాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి ప్రజల భద్రత కోసం చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. లోతట్టు ప్రాంతాల నుండి సమన్వయంతో కూడిన సహాయం మరియు తరలింపు చర్యలు చేపట్టేందుకు రెవెన్యూ, మత్స్య, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ మరియు ఇతర సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం కొనసాగించాలి. వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో ప్రజలు చెట్ల కింద ఉండరాదని, పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను పాటించి, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు లేదా తుఫాన్ షెల్టర్ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.ఈదురు గాలులు లేదా వర్షాల కారణంగా రహదారులపై చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిన సందర్భాల్లో వెంటనే సమాచారం అందించి, వాటిని తొలగించే చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. ఉధృతంగా ప్రవహించే నదులు, వాగులు, వంకల ప్రాంతాల్లో ఈత కొట్టడం, చేపలు పట్టడం వంటి పనులకు ఎవరూ వెళ్లరాదని హెచ్చరించారు.



మత్స్యకారులు కూడా ఈ వర్షాల సమయంలో సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో శిథిలాలను తొలగించడానికి ప్రొక్లెయిన్లు/జెసిబిలను సిద్ధంగా ఉంచాలన్నారు. రెయిన్ కోట్లు, తాళ్లు, అత్యవసర లైట్లు, పవర్ రంపపు కట్టర్లు, బ్యాకప్ విద్యుత్ వనరులు వంటి ముఖ్యమైన పరికరాలను, వరద సహాయ చర్యల కోసం మత్స్యకారులు, ఈతగాళ్ళ ఏర్పాటు చేసుకోవాలి.ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ తమ విధులను నిర్వహించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా సంబంధిత స్థానిక పోలీసు అధికారులకుసమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.

# మండల అధికారులతో సమావేశం నిర్వహించిన : తహసిల్దార్





**- వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసిల్దార్**

**పొన్నలూరు : గాయత్రి వార్తలు:**
మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులతో, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా తహశీల్దార్ వి.పుల్లారావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో భారీ వర్షం హెచ్చరికల నేపథ్యంలో మండల స్థాయి అధికారుల యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలని అప్రమత్తం చేయవలసిందిగా తెలపటమైనది ఏదైనా అనుకోని విపత్తులు సంభవించినప్పుడు అధికారులందరూ ఎల్లప్పుడు అందుబాటులో ఉండి తక్షణమే సమాచారాన్ని పై అధికారులకు నివేదించవలసినదిగా చూచించదం జరిగినది. మండలంలోని చెరువుల యొక్క ఆయకట్టు సామర్థ్యాన్ని అధికారులు తెలియచేసి ప్రజలను అవగాహన చేయాలనీ తెలియజేయడమైనది. మండలంలోని గ్రామ సచివాల సిబ్బంది గ్రామ హెడ్ క్వార్టర్ లోని ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులని నివేదించవలసినది తెలియపరచడం జరిగినది. పాలేరు వాగు ప్రవహించే 7 గ్రామ పంచాయతీలు కోటపాడు, చెన్నిపాడు, రావలకొల్లు, ఉప్పలదిన్నె, వేంపాడు, ముప్పాళ్ల లో వాగు పారే హై రిస్క్ జోన్ దగ్గర పిఎస్ విఆర్ఓ వీఆర్ఏ ,సచివాలం సిబ్బంది కి షిఫ్ట్ లు డ్యూటీ లు వేసి మానిటరింగ్ చేయాలనీ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.లోతట్టు ప్రాంతాలు లో జెసిబి నీ అందుబాటు లో పెట్టుకోవాలని చూచించదం జరిగినది. పారిశుధ్యం, తాగునీరు, గర్భిణులు , పంటపొలాలు, పాఠశాల అంగన్వాడీ భవనాలు తధితర అంశాలు గురించి చర్చించడం జరిగినది. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను అనుసరించి మండల తహసీల్దారు వారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ని ఏర్పాటు చేసి మండల ప్రజలకి అవగాహన కల్పించడం జరిగినది .

# శాసనసభ్యులకు మహాకుంభాభిషేక కార్యక్రమ కరపత్రం అందజేసిన విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు

**కనిగిరి : గాయత్రి వార్తలు:**
పామూరు మండలం విరాట్ నగర్ శ్రీశ్రీశ్రీ గాయత్రివిశ్వకర్మ, శ్రీ గోవిందమాంబసమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దివ్య సన్నిధిలో సహస్ర కలశ మహాసంప్రోక్షణమహాకుంభాభిషేక మహొత్సవము జరగబోతున్నందున కార్యక్రమ ఆహ్వాన పత్రాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్రకు పట్టణ విశ్వబ్రాహ్మణ సోదరులు శాసనసభ్యులకు కరపత్రంను అందజేశారు.కార్యక్రమ వివరాలు:తేది: 01-11-2025 శనివారం 10-51 నిలకు నూతన శివాలయం ప్రతిష్ఠా కార్యక్రమము (విశేష సుదర్శన హొమము) రెండవ తేదీ ఆదివారం మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 417వ జయంతి మహొత్సవము, 03-11-2025 సోమవారం ద్వాదశవర్ష (12వ) వార్షికోత్సవ మహాకుంభాభిషేకము (ఏకాదశ రుద్ర హొమములు ) అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా గ్రామోత్సవము. నిర్వహించడం జరుగుతుంది విచ్చేయు భక్తులందరికీ మహా అన్నదానం కార్యక్రమం కలదు. కావున భక్తులందరూ పాల్గొని మహా కుంభాభిషేకం జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం ఆలయ కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణులు తెలిపారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి కి పామూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగేంద్ర చారి విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు అందరూ కరపత్రం



అందజేశారు. ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నొస్సం నాగేంద్ర చారి దేవస్థానం చైర్మన ముండ్లపాటి దొరసనయ్య చారి నొస్సం సుఖేష్ పెరమన బాలా చారి రేవూరి గురుబ్రహ్మం నెల్లూరి రఘు శానంపూడి చంద్రశేఖర్ భీమవరం సురేష్ మంగంపేట ప్రసాద్ విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా నందిగామ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా భారత వనిత ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సి.ఐ. నాయుడు

**గాయత్రి వార్తలు:**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం మీడియా మిత్రులు పోలీసులు రాజకీయ నాయకుల తో కలిసి భారత వనిత పత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న సి.ఐ.వై.వి.వి.యల్. నాయుడు
ఈ కార్యక్రమం లో మీడియా మిత్రులు గాడిపర్తి సీతారామారావు మస్తాన్ రమాదేవి ప్రియాంక రాజు తేజ సుధాకర్ సుబాని తెదేపా పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము తదితరులు ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు



# సింగరాయకొండ లో పర్యటించిన జిల్లా కలెక్టర్

**- భారీ వర్షాలు అనే పద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్**

**సింగరాయకొండ :గాయత్రి వార్తలు:**
భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజాబాబు సింగరాయకొండ మండలం, ఊళ్ళపాలెం గ్రామాన్ని సందర్శించి మత్స్యకారులతో మాట్లాడటం జరిగింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు సముద్రంలోకి వెళ్లరాదని జిల్లా కలెక్టర్, మత్స్యకారులకు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఊళ్ళపాలెం గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించి అత్యవసర వైద్య సేవలకు సంబంధించి మందులు ఉన్నాయా లేవా అని పరిశీలించి, అవసరమైన మందులు సిద్ధంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులను ఆదేశించారు.గ్రామ సచివాలయం పరిసరాలు శుభ్రంగా లేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సాయంత్రం నాటికి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి అవసరమైతే పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేయుటకు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ వెంట అధికారులు పాల్గొన్నారు.








# శ్రీ వెంగమాంబ అమ్మవారిని దర్శించుకున్న దేవదాయ శాఖ మంత్రి ఆనం రెడ్డి,ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్.....



**దుత్తలూరు : గాయత్రి వార్తలు:**
మండలం లోని నర్రవాడ శ్రీ వెంగమాంబ ఆలయాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం మాట్లాడుతూ దేవాలయల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఆలయ పునఃనిర్మాణంకు పది కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ముందుగా దేవాదాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఆలయ ప్రాంగణం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రాంతీయ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, దేవాదాయ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వాయు లింగేశ్వరుని దర్శించుకున్న మాజీ మంత్రి రోజా

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు ఆర్కే రోజా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్ల దర్శనం కోసం విచ్చేశారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం వేద పండితులతో ఆశీర్వదించి స్వామి అమ్మ వాళ్ళ శేష వస్త్రం సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ,లోకేష్ యాదవ్, శ్రీవారి సురేష్, తేజు రాయల్, ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.